teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 44 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 19 జూలై 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ వర్ష సూచన

**తెలుగు, కర్ణాటక, కేరళల రాష్ట్రాలకు ఐఎండీ హెచ్చరిక**



తెలంగాణ బ్యూరో, జులై 18 (తీన్మార్ న్యూస్): దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ భారీ వర్ష సూచన చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. దీంతో తెలంగాణకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్‌లో వర్షపాతం

మిగతా 2 లో



## సౌత్ సెంట్రల్ రైల్వేస్ కీలక నిర్ణయం

ప్రయాణికుల నుంచి అభ్యర్థనలు.. స్పందించిన రైల్వే

రద్దీ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వీక్లీ సర్వీసులు

.. వివరాలు 2లో





## దూకుడు పెంచిన ఈగల్ టీమ్

86 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న టీం

గంజాయి కొనుగోళ్లపై ఫోకస్

.. వివరాలు 2లో



## బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గవర్నర్

# న్యాయ సలహా

**గవర్నర్ పరిశీలనలో రిజర్వేషన్ బిల్లు - న్యాయపరమైన చిక్కులు**

- పరిమితి దాటడంవల్ల సమస్యలను పరిశీలిస్తున్న గవర్నర్
- గవర్నర్ నిర్ణయం - రాష్ట్రపతికి వెళ్లే అవకాశం
- స్థానిక సంస్థల ఎన్నికల పర్వం
- 50% రిజర్వేషన్ పరిమితిపై ఉత్కంఠ




తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై న్యాయ సలహా కోరినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌ను ప్రస్తుతం ఉన్న 29% నుండి 42%కి పెంచే లక్ష్యంతో రూపొందించిన బీసీ రిజర్వేషన్ బిల్లు మార్చి 17న అసెంబ్లీలో ఆమోదం పొందింది.

## జిల్లాల్లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు

ఇక వాహనదారులకు బ్యాడ్ న్యూస్

వాహనాల్ని పట్టుకునేందుకు సిద్ధం అవుతున్న రవాణాశాఖ

రూ.3.30 కోట్లతో 30 ప్రాంతాల్లో 60 ఏఐ కెమెరాలు



తెలంగాణ బ్యూరో, జులై 18 (తీన్మార్ న్యూస్): రూల్స్ పాటించకుండా ఫైన్ కట్టకుండా తప్పించుకు తిరిగే వాహనదారులకు ఇక నుంచి బ్యాడ్ న్యూస్. వాహనాలను ఆపకుండానే ఫైన్ వేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలను (ఏఎన్ పీఆర్) ఏర్పాటు చేస్తున్నారు. ఈ కొత్త టెక్నాలజీతో నిబంధనల ఉల్లంఘించే వాహనాల్ని వెంటనే పట్టుకునేందుకు

మిగతా 2 లో

## పంచాయతీ నుంచి జెడ్పీ చైర్మన్ వరకు అన్నీ బీజేపీ గెలవాలి

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

బీజేపీ శ్రేణులకు ఎంపీ రఘునందన్ పిలుపు



02



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నమూనా విడుదల

అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట విద్య

ఒక్కోటి 20-25 ఎకరాల్లో నిర్మాణం

రూ.25,000 కోట్లతో అందుబాటులో సకల సౌకర్యాలు

తెలంగాణ బ్యూరో, జులై 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా

మిగతా 2 లో

## గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలపై పొన్నం సీరియస్



02

పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి

327 గురుకులాల ప్రిన్సిపాల్ లు, ఆర్సీఓలతో మీటింగ్

టీచర్ లకు పలు ఆదేశాలు జారీ



02

## ఉత్తమ్, పొంగులేటి, భట్టి ఫోన్లు ట్యాప్ చేయడం లేదా..?

**నీ.. సీఎం సీటుకు ఎసరు పెడతారని..**

దమ్ముంటే రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్

సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

## పేదలను అడ్డం పెట్టుకుని ఆక్రమిస్తున్నది పెద్దలే..

హైడ్రా తొలి వార్షికోత్సవంలో రంగనాథ్

ఏడాదిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం

రూ.30 వేల కోట్ల విలువైన భూములను కాపాడాం



.. వివరాలు 2లో



## పవర్ ప్రాజెక్టులలోని యూనిట్లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశం

జెన్కో అధికారులతో సమీక్ష, కీలక సూచనలు

నల్గొండ, జూలై 18 (తీన్మార్ న్యూస్): నల్గొండ జిల్లా, నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్‌లో శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై సమీక్ష

మిగతా 2 లో

## మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంలో సీఎం రేవంత్

అందులో భాగంగానే మహిళలకు వడ్డీలేని రుణాలను

రాత్రి మంత్రి దనసరి అనసూయ (సీతక్క)







02

## కాకతీయ జూలాజికల్ పార్క్‌లో తెల్లపులి

మంత్రి సురేఖ చేతుల మీదుగా ఎంక్లోజర్‌లోకి విడుదల

## సైమా అవార్డుల ప్రదానోత్సవ తేదీలు ఖరారు

**సెప్టెంబర్ 5, 6 తేదీల్లో 13వ ఎడిషన్ ప్రదానోత్సవం**



.. వివరాలు 2లో

# బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గవర్నర్ "న్యాయ" సలహా

హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై న్యాయ సలహా కోరినట్టు సమాచారం. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌ను ప్రస్తుతం ఉన్న 29% నుండి 42%కి పెంచే లక్ష్యంతో రూపొందించిన బీసీ రిజర్వేషన్ బిల్లు మార్చి 17న అసెంబ్లీలో ఆమోదం పొందింది.



**పార్లమెంటు, హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఆర్డినెన్స్**

అసెంబ్లీ ఆమోదం పొందిన తర్వాత ఈ బిల్లును చట్టం చేసేందుకు పార్లమెంటుకు పంపగా అక్కడ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే, సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఈ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చేందుకు సిద్ధం అయింది.

**గవర్నర్ పరిశీలనలో రిజర్వేషన్ బిల్లు - న్యాయపరమైన చిక్కులు**

బీసీ రిజర్వేషన్ బిల్లును ఇప్పటికే గవర్నర్‌కు పంపినప్పటికీ, ఆయన ఇంకా ఆమోదం తెలపలేదు. దీనిపై గవర్నర్ న్యాయ సలహా కోరారు. ఈ క్రమంలో ఈ ఆర్డినెన్స్ ఆమోదానికి మరింత సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లు రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు నిర్దేశించిన 50% పరిమితిని దాటి 67%కి తీసుకెళ్తుంది. దీనిలో బీసీలకు 42%, ఎస్సీలకు 18%, ఎస్టీలకు 10% రిజర్వేషన్లు ఉన్నాయి. 50% రిజర్వేషన్ పరిమితిని దాటడం వల్ల కలిగే న్యాయ సమస్యలను గవర్నర్ పరిశీలిస్తున్నారు.

**గవర్నర్ నిర్ణయం - రాష్ట్రపతికి వెళ్లే అవకాశం**

గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గవర్నర్లు బిల్లులను ఒక నెలలోపు ఆమోదించాలి లేదా తిరిగి శాసనసభకు పంపాలని ఆదేశించిన నేపథ్యంలో, గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ బిల్లును రాష్ట్రపతికి పంపితే, తెలంగాణ నుండి రాష్ట్రపతి భవన్‌లో పెండింగ్‌లో ఉన్న మూడవ బిల్లుగా ఇది మారుతుంది. ఈ బిల్లు ఆమోదం పొందితే, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలవుతుంది.

## గురుకులాల్లో "ఫుడ్ పాయిజన్" సంఘటనలపై పొన్నం సీరియస్

హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ తదితర సంఘటనలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులపై సీరియస్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 327 బీసీ గురుకులాల ప్రిన్సిపాల్ లు, ఆర్సీఓలు, గురుకుల సెక్రటరీ సైదులు, బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్ లతో పాటు ఇతర అధికారులతో మంత్రి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటనలు బాధాకరమని మంత్రి పొన్నం ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అర్సీఓలు విధిగా గురుకులాలు తనిఖీలు చేయాలని ఆదేశాలిచ్చారు. ప్రిన్సిపాల్‌లు, టీచర్‌లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గురుకులాల్లో ఏదైనా సంఘటన జరిగినప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడంలో రాజీపడొద్దు ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు పోషకాలతో పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో శుభ్రత పాటించాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గురుకులాల్లో ఏ సంఘటన జరిగినా అధికారులదే బాధ్యత అని వార్నింగ్ ఇచ్చారు.

## పేదలను అడ్డం పెట్టుకుని ఆక్రమిస్తున్నది పెద్దలే..

హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే తమ ఆస్తులను పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. హైడ్రా తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ అంబర్ పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి శుక్రవారం పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి. హనుమంతరావుతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై రంగనాథ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్ అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు.

**ఏడాదిలో ఎన్నో సవాళ్లు**

ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. ఆక్రమణలను నివారించడంతో పాటు హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం. ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ. 30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా. హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారని చెప్పారు రంగనాథ్

**ఒవైసీ కళాశాలపైనే పదేపదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు.**

ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాలపైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి? ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదు అని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంలో సీఎం రేవంత్



హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఉన్న ఆడబిడ్డలందరినీ కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ సంకల్పంతో ఉన్నారని అన్నారు మంత్రి సీతక్క. అందులో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘం లో వుండటం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఒకవేళ మహిళ చనిపోతే ఆమె పేరున ఉన్న అప్పుల్లో రూ. 2 లక్షలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు.మహిళా సంఘం అంటేనే వ్యాపారం చేయాలని మహిళా సంఘాల ద్వారా వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు మంత్రి సీతక్క. 60 ఏళ్లు దాటినా కూడా మహిళా సంఘం లో చేర్పిస్తున్నామని అన్నారు. రూ.300 కోట్లు వెచ్చించి మహిళలు తయారు చేసిన వస్తువులను అమ్ముకోవడం కోసం హైదరాబాద్ లో షాప్ లు తెరిపించినట్లు చెప్పారు. గోదాంలు, మిల్లులు,పెట్రోల్ బంక్ లు, కోళ్ల ఫామ్ లు ఇంకా చాలా మహిళా సంఘాలకు ఇస్తున్నామని అన్నారు. ఇందిర మహిళా శక్తి వంట అమ్మ చేతి వంట అని అన్నారు. ఆడవాళ్లు లేకుంటే సమాజం లేదని ఆడవాళ్ల లో ఉక్కు మహిళా ఇందిరమ్మ అని అన్నారు. ఒక మహిళ అయినటువంటి ఇందిరమ్మ అప్పుడే పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని కొనియాడారు. పేదరికం వుండొద్దు అంటే మహిళల చేతిలో డబ్బులు ఉండాలని అన్నారు మంత్రి సీతక్క. ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇవ్వడమే కాకుండా ఆ ఇంటికి మహిళను ఓనర్ ను చేస్తున్నామని అన్నారు.

## ఉత్తమ్, పొంగులేటి, భట్టి ఫోన్లు ట్యాప్ చేయడం లేదా..?

ఖమ్మం, జులై 18 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. నీ సీఎం సీటుకు ఎసరు పెడతారని ఉత్తమ్, పొంగులేటి, భట్టి ఫోన్లు ట్యాప్ చేయడం లేదా?. దమ్ముంటే దీనికి రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఖమ్మం పర్యటనలో భాగంగా శుక్రవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ రేవంత్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి సరిగా కేసులు కూడా పెట్టడం రాదు. మాపై దొంగ కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం,ఫోన్ ట్యాపింగ్,కారు రేసింగ్ అని తప్పులు పెడుతున్నారు. లీకులు తప్ప ఆయన పెద్దగా చేసేదేమీ లేదు. రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఖమ్మం జిల్లాకు సీఎం రేవంత్ ఏం అభివృద్ధి చేశారు? 18 నెలల పాలనలో రాష్ట్రానికి ఏం అభివృద్ధి చేశారు. ఎప్పుడైనా,ఎక్కడికైనా చర్చకు సిద్ధం. కేసీఆర్ సీతారామ ప్రాజెక్ట్ కడితే రేవంత్ రిబ్బన్ కట్‌చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పొంగులేటికి కాంట్రాక్ట్‌లు వచ్చాయి. 2014లో ఖమ్మం ఎలా ఉండేది. మా పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో మీకు తెలియదా?. ఖమ్మంను అభివృద్ధి చేసింది కేసీఆర్ కాదా? సీఎం రేవంత్ సీటుకు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి ఎసరుపెడుతున్నారు. అందుకే వారి ఫోన్లు ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి సీఎం రేవంత్ సమాధానం చెప్పాలంటూ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపారు.



**నేను మంచోడిని కాదు**
**నెక్స్ట్ టైమ్ అధికారంలోకి**
**వస్తే కేసీఆర్ చెప్పినా విననుపేర్లు రాసి పెట్టుకుని మరీ వడ్డీతో చెల్లిస్తా..**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

తానైతే మంచోడిని కాదని, నెక్స్ట్ టైమ్ అధికారంలోకి వచ్చాక కేసీఆర్ చెప్పినా వినబోనని, అందరి పేర్లు రాసి పెట్టుకుని మరీ వడ్డీతో చెల్లిస్తామన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇటీవల మల్కాజిగిరిలో కాంగ్రెస్ - బీఆర్ఎస్ ల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన పార్టీ నాయకుల్ని కేటీఆర్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల్ని వేధిస్తోన్న ప్రతిఒక్కరి పేరు రాసుకోవాలని సూచించారు. ఏసీపీలు, డీసీపీలు, సీఐలు, ఎస్సైలు ఇలా ఎవరెవరైతే బీఆర్ఎస్ నేతలను వేధిస్తున్నారో వాళ్ల పేర్లు రాసి ఉంచాలని, నెక్స్ట్ టైమ్ కేసీఆర్ చెప్పినా వినబోనని, తానైతే మంచోడిని కాదని తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలెవరూ ధైర్యం కోల్పోవద్దన్నారు. ఈనెల 15వ తేదీన మల్కాజ్ గిరి ఆషాఢమాస బోనాల చెక్కుల పంపిణీ సందర్భంగా అల్వాల్ లో కాంగ్రెస్ - బీఆర్ఎస్ ల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, మర్రి రాజశేఖర్ రెడ్డి రాగా బీఆర్ఎస్ వాళ్లకు సీట్లు లేకుండా కాంగ్రెస్ పార్టీ వాళ్లే కూర్చోవడంతో గొడవ రాజుకుంది. ప్రస్తుత కార్పొరేటర్లకు స్టేజీపై కుర్చీలు లేకుండా మాజీ కార్పొరేటర్లకు సీట్లు ఇవ్వడంపై బీఆర్ఎస్ కార్పొరేటర్లు మండిపడ్డారు. తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోగా కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ కార్పొరేటర్లపై దాడి చేశారు.

## పవర్ ప్రాజెక్టులలోని యూనిట్లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలి

మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.



**ప్రాజెక్టుల పురోగతిపై ఉప ముఖ్యమంత్రి దిశానిర్దేశం**

సమీక్ష ప్రారంభంలో అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆయా పవర్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేస్తూ, రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టుల యూనిట్లను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలని, పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని స్పష్టం చేశారు.

**పనితీరు ప్రణాళిక, సమీక్షల షెడ్యూల్**

అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్‌ను రూపొందించాలని ఆయన సూచించారు. ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు.

**పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, నూతన సాంకేతికతపై దృష్టి**

ప్రతి సంవత్సరం విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ పెరిగిందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్‌డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అప్‌డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

**సిబ్బందికి రెసిడెన్షియల్ శిక్షణ, పునరుత్పాదక ఇంధనం**


రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది, సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీపై మూడు రోజుల పాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీపై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు.

గత సంవత్సర పనితీరుపై ప్రశంసలు, భవిష్యత్ జాగ్రత్తలు

గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్‌డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్‌ను అందించగలిగారని ఉప ముఖ్యమంత్రి అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్‌పైన ఆధారపడి ఉందని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్‌పైన ఆధారపడి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు.

## దూకుడు పెంచిన ఈగల్ టీమ్

హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఈగల్ టీమ్ దూకుడు పెంచింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించింది. గంజాయి కొనుగోలు చేస్తుండగా 86 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నది. పట్టుబడిన వారిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, విద్యార్థులు, డెంటల్ టెక్నీషియన్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మార్కెటింగ్ ఉద్యోగులు, హెచ్‌ఆర్ మేనేజర్లు ఉన్నట్లు సమాచారం. 'భాయ్ బచ్చా ఆగయా' అంటూ వాట్సాప్ గ్రూప్ ద్వారా గంజాయి అమ్మకాలు జరుపుతున్నట్లు గుర్తించారు. కాగా, ఇటీవలే హైదరాబాద్‌లోని మల్నాడు రెస్టారెంట్‌లో డ్రగ్స్ పార్టీని ఈగల్ టీమ్ భగ్నం చేసిన విషయం తెలిసిందే.




## జిల్లాల్లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ కెమెరాలు

మొదటి పేజీ తరువాయి



రవాణాశాఖ సిద్ధం అవుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా పనిచేసే కెమెరాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నారు. అందుకోసం రూ.3.30 కోట్ల ఖర్చుతో 30 ప్రాంతాల్లో 60 ఏఎన్‌పీఆర్ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. దీనికోసం పరిపాలనపరమైన అనుమతుల్ని జారీ చేస్తూ రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నిధుల విడుదలకు అన్ని రకాల అనుమతులు రానున్నాయి. వెహికిల్ టాక్స్ కట్టకపోవడం, ఓవర్ లోడింగ్ వంటి నిబంధనలను ఉల్లంఘించే వాహనాల్ని పట్టుకునేందుకు ఈ కెమెరాలు దోహదం చేస్తాయి. ఏఐ సాయంతో వహికిల్ నంబర్ ను ఆటోమేటిక్ గా గుర్తిస్తాయి కెమెరాలు. వెహికిల్ డీటైల్స్ అన్ని అధికారులకు పంపిస్తాయి. దీంతో వేగంగా పట్టుకోవడానికి వీలవుతుంది. ఇటీవల కామారెడ్డి చెక్‌పోస్టు వద్ద జూన్ నెలలో ప్రయోగాత్మకంగా కెమెరాలు ఏర్పాటు చేయగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమమేధ) ద్వారా వాహనాల సమాచారం క్షణాల్లో తెలిసిపోయిందని అధికారులు తెలిపారు. ఇదే టెక్నాలజీతో పనిచేసే కెమెరాలు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కెమెరాలకు దూరంగా ఉండి అధికారులు కెమెరా పంపే సమాచారంతో వెహికిల్ ను ముందుగానే గుర్తించి దూరంగా ఆపుతున్నారు. నిబంధనలను పాటించని వెహికిల్స్ ను కెమెరా సహాయంతో అడ్డుకుని జరిమానాలు విధిస్తున్నారు. ఇలా చేయడం వలన రోడ్లపై కనిపించే ప్రతి వాహనాన్ని ఆపాల్సిన అవసరం ఉండదని అధికారులు చెబుతున్నారు

## పంచాయతీ నుంచి జెడ్పీ చైర్మన్ వరకు అన్నీ బీజేపీ గెలవాలి

హైదరాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీ కీలక నేత, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పంచాయతీ నుంచి జెడ్పీ చైర్మన్ వరకు అన్నీ బీజేపీ అభ్యర్థులే గెలవాలని అన్నారు. మూడు నెలలకు సరిపడా మోడీ సర్కార్ రేషన్ బియ్యం ఇచ్చిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రీజనల్ రింగ్ రోడ్‌కు కేంద్రం నిధులు కేటాయించిందని తెలిపారు. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ కార్యకర్తలకు చెప్పారు. ఇదిలా ఉంటే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు ఆదేశించడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ముమ్మరం చేసింది. రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, బ్యాలెట్ పేపర్లను సిద్ధం చేశారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నమూనా విడుదల

మొదటి పేజీ తరువాయి

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నమూనా విడుదలైంది. అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించే ఉద్దేశ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ పాఠశాలల నమూనా ఎంతో ఆకర్షణీయంగా, విశాలమైన క్యాంపస్ తో, అంతర్జాతీయ పాఠశాలలకు ధీటుగా ఉంది. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్న ఈ స్కూల్స్ ఒక్కోటి 20-25 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. కొన్నిచోట్ల వీటి నిర్మాణాలు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఈ పాఠశాలలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించనున్నాయి. రూ.25,000 కోట్లతో నిర్మిస్తున్న ఈ స్కూళ్లలో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ బోర్డులు, క్రీడా సౌకర్యాలతో సమగ్ర అభివృద్ధిని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కాకతీయ జూలాజికల్ పార్క్‌లో తెల్లపులి

హన్మకొండ, జులై 18 (తీన్మార్ న్యూస్): హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్‌లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్‌లో హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్ నుండి తీసుకొచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్‌లోకి శుక్రవారం విడుదల చేశారు. అలాగే జూలోని జంతువుల సమాచారం తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్స్, చాట్ బాట్ మరియు వన మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. జూ పార్కును మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని జంతు ప్రేమికులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

## సైమా అవార్డుల ప్రదానోత్సవ తేదీలు ఖరారు

తెలంగాణ బ్యూరో, జులై 18 (తీన్మార్ న్యూస్): దక్షిణ భారత అంతర్జాతీయ చలనచిత్ర అవార్డుల (సైమా) ప్రదానోత్సవ తేదీలు ఖరారయ్యాయి. సైమా 13వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం సెప్టెంబర్ 5, 6 తేదీల్లో దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరగనుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం చిత్ర పరిశ్రమలలోని కళాకారులు, సాంకేతిక నిపుణుల కృషిని గౌరవిస్తూ 2012 నుంచి ఈ అవార్డులు ఇస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజుల కార్యక్రమంలో మొదటి రోజు (సెప్టెంబర్ 5) "జనరేషన్ నెక్స్ట్ అవార్డ్స్" కింద డెబ్యూట్ నటీనటులను సత్కరిస్తారు. రెండవ రోజు (సెప్టెంబర్ 6) తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం చిత్రాలకు ఉత్తమ చిత్రం, నటుడు/నటి, దర్శకుడు, సంగీత దర్శకుడు, సాంకేతిక నిపుణులు, జీవన సాఫల్య పురస్కారాలు వంటి విభాగాలలో అవార్డులు ప్రదానం చేయబడతాయి. వీటికి సంబంధించిన నామినేషన్లు, జ్యూరీ ఎంపిక పబ్లిక్ ఓటింగ్ ద్వారా నిర్ణయించబడతాయి.

## సౌత్ సెంట్రల్ రైల్వేస్ కీలక నిర్ణయం

సికింద్రాబాద్, జులై 18 (తీన్మార్ న్యూస్): పెరుగుతోన్న రద్దీ, ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థనలు అందిన నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వేస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వివిధ ప్రాంతాల నుంచి 16 ప్రత్యేక వీక్లీ సర్వీసులను నడిపేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 15 వరకు (ప్రతి శుక్రవారం) ఎర్నాకుళం- పాట్నా (06085) మార్గంలో నాలుగు రైళ్లు, ఈనెల 28నుంచి ఆగస్టు 18 వరకు (ప్రతి సోమవారం) పాట్నా-ఎర్నాకుళం (06086) మధ్యలో నాలుగు రైళ్లు నడుస్తాయని తెలిపారు. ఆగస్టు 3 నుంచి 24వరకు (ప్రతి ఆదివారం) తిరుపతి - చర్లపల్లి (07481) మార్గంలో నాలుగు రైళ్లు, ఆగస్టు 4నుంచి 25వరకు (ప్రతి సోమవారం) చర్లపల్లి - తిరుపతి (07482) రూట్లలో నడుపనున్నట్లుగా సౌత్ సెంట్రల్ రైల్వేస్ అధికారులు తెలిపారు.

## దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర వాతావరణ శాఖ వర్ష సూచన

మొదటి పేజీ తరువాయి

మరింత పెరిగే అవకాశం ఉందని ఐఎండీ హైదరాబాద్ చీఫ్ కె నాగరత్న తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. 33 జిల్లాల్లో కొన్ని ప్రదేశాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు మరియు బలమైన గాలులు కూడా సంభవించే అవకాశం ఉందని స్పష్టం చేసింది. జూలై 22 వరకు కేరళ, తమిళనాడు, కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వార్నింగ్ ఇచ్చింది. రాబోయే రోజుల్లో రాయలసీమ, లక్షద్వీప్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## శ్రీ మదన గోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి



కొల్లాపూర్, జూలై 18 (తీన్మార్ న్యూస్): కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో శ్రీ మదన గోపాల స్వామి దేవాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జటప్రోలులో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి హాజరైన సీఎం ఇక్కడి పురాతన మదన గోపాల స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో సీఎం పేరిట అర్చన చేసిన అర్చకులు ఆయనను వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సి ఎం రేవంత్ రెడ్డి ఆలయ చరిత్రను పూజారులను అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ భట్టి మల్లు రవితో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం చేయూత పెన్షన్ పెంచాలి

### ఆగస్టు 13న చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయండి : ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస రావు



హనుమకొండ కేయు, జూలై 18 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ లు రూ 6000 కు అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 పెంచాలని, వచ్చే స్థానిక ఎన్నికల్లో రాజకీయ భాగస్వామ్యం కల్పించాలని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ అతిథి గృహంలో వికలాంగుల సంఘం కేయూ ఇంచార్జ్ బోస్కా నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిలుగా పాల్గొన్న డా. పుల్లా.శ్రీనివాస్ డా..మామిడి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు.పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు.పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న హన్మకొండ జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ, కేయూ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ మాదిగ అద్దూరి లక్ష్మణ్ మాదిగ తరుణ్ మాదిగ అధిక సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు

## ఈ నెల 28న ప్రత్యేక బస్సులు

### టూర్ ప్యాకేజ్ టికెట్ ధర ఒక్కసారి 5300 రూ.

### జిల్లా డిపో మేనేజర్ ఇంధు వెల్లడి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి డిపో మేనేజర్ ఇంధు శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించి ఈ క్రింది విషయాలు తెలియజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజానికానికి ఒక శుభవార్తగా ఈ నెల 28న కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, కాంచీపురం, తిరుపతి, శ్రీకాళహస్తి ప్రత్యేక బస్సు నడిపించబడుతుందని తెలిపారు. ఈ టూర్ ప్యాకేజ్ టికెట్ ధర ఒక్కసారి 5300 రూపాయలు. ప్రయాణం చేయాలనుకునేవారు సీటు బుకింగ్ కోసం ఈ నెంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు: 9701967519, 8801778959 మరియు వచ్చే నెలలో కూడా వారానికి ఒకటి చొప్పున టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విజయవాడ, అన్నవరం, భద్రాచలం, పంచారామాలు, షిరిడి వంటి ప్రముఖ యాత్ర స్థలాలు ఉండనున్నాయి. 30 మంది ప్రయాణికులు ఉండినచో వారి కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ శ్రీమతి ఇంధు తెలిపారు. ఈ టూర్ ప్యాకేజీలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## ట్రాన్స్ జెండర్ల ఉపాధి కోసం దరఖాస్తులు ఆహ్వానం



మహబూబాబాద్, జూలై 18 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాలోని ట్రాన్స్ జెండర్లకు తెలియజేయునది ఏమనగా, వికలాంగులు, వయో వృద్ధుల శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, స్వయం ఉపాధి రంగాల్లో రాణించేందుకు డ్రైవింగ్, ఫొటో, వీడియో గ్రఫీ, బ్యుటీషియన్, జ్యూట్ బ్యాగ్ మేకింగ్, టైలరింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించబడునని జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష నేడు ఒక ప్రకటనలో తెలిపారు. కావున, జిల్లా పరిధిలో అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో http://wdsc.telangana.gov.in నందు ఈ నెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్షం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి



హైదరాబాద్, జూలై 18 (తీన్మార్ న్యూస్): సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యములో సమాచార హక్కు భవన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా యువకులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్యం చేయాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అని కలిసి మాట్లాడడం జరిగింది. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

### రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ అధ్వర్యంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లుతో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మహిళ మరణిస్తే 2 రుణ. మాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంగంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.

గోదాంలు, మిల్లులు, పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాలకు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని, మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిల్లలను బాగా చదిస్తారని వివరించారు. నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంగంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూమహిళా సంఘలాలలో సభ్యులుగా చేరాలని సూచించారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం అని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మండలానికి ఒకటి చొప్పున బస్సు ఇస్తున్నామని అన్నారు. నైనిపాకలో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని, విద్యుత్తు ప్రభుత్వమే కొనుగోలు చేసి సంఘాలను నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు. మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా, చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో 6700 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లించామని, అలాగే నిమ్స్ లో అంచనాలు వేయించి ఆరోగ్య శ్రీ కవరు కానీ 1100 మందికి ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు. చదువుకున్న విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ధనవంతులు తినే బియ్యమే పేదలు తినాలన్న సంకల్పంతో సంవత్సరానికి 4 వేల కోట్ల రూపాయలు భారం పడుతున్నా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సన్న దాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. ఆనాడు వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తునిచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదకల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇప్పటి వరకు గృహజ్యోతి ఉచిత విద్యుత్తుకు 280 కోట్లు చెల్లించామని అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో గాంధీనగర్ వద్ద ఇంటిగ్రేటెడ్. మోడల్ రెసిడెన్షియల్. పాఠశాల నిర్మాణము చేపట్టనున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు సందర్భంగా 6 గురు వ్యక్తులు, 1190 జీవాలు మరణించాయని, 124 చెరువులు తెగిపోయాయని ఆనాడు ముఖ్యమంత్రి పరామర్శించలేదని, తమ ప్రభుత్వం ఏర్పాటు తదుపరి

మరణించిన వ్యక్తులకు, జీవాలకు పరిహారం, అలాగే తెగిన చెరువులకు 30.70 కోట్లతో మరమ్మతులు చేసి పంట పొలాలకు సాగు నీరు అందించామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని, ప్రజలకు సులభంగా ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. 6.60 కోట్లతో గోరి కొత్తపల్లి, గణపురం మండలాల్ల్ ఎంపిడిఓ కార్యాలయాలు నిర్మాణము చేసినట్లు తెలిపారు. 100 కోట్లుతో దెబ్బ తిన్న రహదారులు మరమ్మతులు చేశామని, 5.50 కోట్లతో జిల్లాసమాఖ్య భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పనులు, విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టు పనులు, 6 ఇందిరా మహిళా శక్తి క్యాంటీలు, మొబైల్ చేపల విక్రయ వాహనం, చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింపచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డీఓ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడిల్లో ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్, జూలై 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. నెల్లికుదురు మండలంలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను, రికార్డులను పరిశీలించారు.

విద్యార్థినీ, విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు ఫలితాలు, విద్య బోధనలపై పరిశీలన చేశారు. 2025-2026 విద్యా సంవత్సరంలో మహబూబాబాద్ జిల్లాలోని అన్ని కేజీబీవీ లలో విద్యార్థుల అభ్యసనా స్థాయిలను పెంచడం కోసం ఈ క్రింది వినూతన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు అందులో భాగంగా

1. ఖాన్ అకాడమీ
2. ఫిజిక్స్ వాలా
3. IIT-NEET శిక్షణ తరగతులు
4. సైకిల్ పార్ట్ టెస్టులు (CPTs
5. న్యూ మెనూ విద్యార్థుల బోధన అభ్యసన కోసం IFPsని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ప్రతి కేజీబీవీ కి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా ఆన్లైన్ పాఠలు వినిపించడం జరుగుతుందన్నారు. ప్రతి కేజీబీవీ లో ఉన్నటువంటి రిపేర్లను సరి చేయడం కోసం సివిల్ వర్క్స్ వేగవంతంగా జరుగుతున్నాయని, సివిల్ వర్క్స్ ద్వారా అన్ని కేజీబీవీ లలో అవసరమైన విద్యుత్తు పరికరాలతో పాటు శానిటేషన్ రిపేరు చేయడం జరుగుతుందని, వంటశాలలకు అవసరమైనటువంటి అన్ని రకాల సౌకర్యాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు శారీరక వ్యాయామం చేయడానికి అవసరమైనటువంటి స్పోర్ట్స్ మెటీరియల్ అధునాతనమైనటువంటి డ్యుయల్ డెస్కులు సమకూర్చడం ఈ వసతులన్నీ సద్వినియోగం చేసుకుంటూ గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో కేజీబీవీలు SSC ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచాయి ఈ సంవత్సరం కూడా ప్రథమ స్థానంలో రావడం కోసం ప్రారంభం నుంచే బోధనా అభ్యసన ప్రక్రియలు వినూత్న కార్యక్రమాలను సమర్థవంతంగా వినియోగించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా నెల్లికుదురు కె.జి.బి.వి, ఉన్నత పాతశాలను సందర్శించి స్టోర్ గదిని, సరకుల నిల్వను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల యొక్క విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. వంట శాలను పరిశీలించి పరిశుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. నెల్లికుదురు అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడి బోధనను పరిశీలించారు. నూతన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు, అనంతరం పి.హెచ్.సి సందర్శించి రికార్డులను పరిశీలించారు.

సీజనల్ వ్యాదులకు తగిన అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పేషెంట్ లకు అవసరమయ్యే ల్యాబ్ టెస్టులను చేయించాలని, నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల వారీగా వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరి వైద్య రిపోర్టులను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షించాలి

### పరిసరాల్లో చెత్త చెదారం తొలగించాలి

### విషపురుగులు వసతి గృహాల్లో రాకుండా చర్యలు తీసుకోవాలి

### లైట్స్ ఏర్పాటు చేయాలి



జనగామ జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు పడుకునే గదులు పరిశీలించి ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు వేడిచేసి చల్లార్చిన నీటిని త్రాగునీరుగా ఇవ్వాలి. వంటగది పరిశుభ్రంగా ఉంచాలి. రైస్, పాలు, ఆయిల్, గ్రుడ్లు తనిఖీ చేయాలి. తాజా కూరగాయలు వినియోగించాలి. శుక్రవారం రాత్రి రెసిడెన్షియల్ స్కూల్స్, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వసతి గృహాలు, కె.జి.బి.వి. ల నిర్వహణ పై సంబంధించిన అధికారులతో గూగుల్ మీట్ ద్వారా అదనపు కలెక్టర్ లతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ముందస్తు జాగ్రత్తలు, తీసుకునే చర్యలపై సలహాలు, సూచనలు ఇచ్చారు. మండల ప్రత్యేక అధికారులు వసతి గృహాల పై పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డెన్స్ తో వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులను బయటకు అనుమతించరాదు. అలాగే ఇంటి నుండి తీసుకుని వచ్చే ఆహార పదార్థాలు చెక్ చేయాలన్నారు. బియ్యం, పప్పు, గ్రుడ్లు, పాలు, నూనె వస్తువులు తాజాగా ఉండాలన్నారు. వండిన భోజనం ముందుగా అధికారులు, సిబ్బంది తినాలని, ఆ తర్వాత నే పిల్లలకు వడ్డించాలన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కె.జి.బి.వి. స్కూల్స్, వసతి గృహాలు లో 8, 9 వ తరగతి విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని, ఉపాధ్యాయులు ఆ కమిటీలో ఉండాలన్నారు. విద్యార్థుల సంఖ్య రిజిస్టర్ లో ప్రతి రోజు నమోదు చేయాలన్నారు. అలాగే వినియోగించిన సామగ్రిని రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు.

పర్యవేక్షించిన అధికారుల సంతకం తీసుకోవాలన్నారు. విద్యార్థులను మూత్ర విసర్జనకు బయటకు వెళ్లనీయరాదన్నారు. పాము, కుక్క కాటు మందులు అందుబాటులో ఉండాలని, సమీపంలోని పి.హెచ్.సి. వైద్యుల నెంబర్లు ప్రతి వసతి గృహంలో ఉండాలన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వసతి గృహాలలో శుభ్రత కొరకు శానిటేషన్ చేపట్టాలని, బ్లీచింగ్ చేయించాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేపట్టాలన్నారు. పరిసరాల్లో చెత్త చెదారం తొలగించాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో ఆర్డీఓ లు, విద్య, వైద్య శాఖల అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, జిల్లా వివిధ శాఖల అధికారులు, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

**మౌలిక వసతులకు ప్రాధాన్యం ఇవ్వండి**

**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేయాలి**

**వసతి గృహాల నిర్వహణపై వార్డెన్లు దృష్టి కేంద్రీకరించాలి**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



ములుగు జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ హాస్టల్లు, సంక్షేమ శాఖ అధికారులతో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల మీద నమ్మకం కలిగి ఈ 2025-26 విద్యా సంవత్సరం వసతి గృహాల్లో చదివే విద్యార్థులశాతం పెరిగిందన్నారు. చదువుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇక్కడి వాతావరణం అలవాటయ్యే వరకూ ప్రిన్సిపాళ్లు శ్రద్ధ వహించాలని, వారి మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ హాస్టళ్లను ఆర్‌బీఎస్‌కే బృందాలు సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేయాలని, వంటకు నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నారు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శుద్ధమైన తాగునీటిని అందించాలని చెప్పారు. పారిశుధ్యం, రోజువారీ మెనూ, ప్రతీ విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరాల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లో స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, ప్రతీనెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. పిల్లలు ఏమైనా మత్తు పదార్థాలు వాడినట్లయితే

వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఏలాంటి సమస్య లేకుండా ఇంటర్ లో ప్రథమ స్థానంలో, టెన్త్ లో ములుగు జిల్లాకు 8వ స్థానం రావడం జరిగిందను అన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ 83 హాస్టల్ ల వార్డెన్లు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు

**కార్డుల్లో 26, 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 13 మండలాలలో ఇప్పటివరకు మొత్తం 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. చెన్నారావు పేట మండలంలో 350, మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయగా, 1557 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసినట్లు, అదేవిధంగా దుగ్గొండి మండలంలో 482 కార్డులు జారీ, 1158 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు, గీసుకొండ మండలంలో 294 కార్డులు జారీ, 1382 సభ్యుల పేర్లు నమోదు, ఖానాపూర్ మండలంలో 72 కార్డులు జారీ, 1078 మంది పేర్లు నమోదు, ఖిలా వరంగల్ లో 1197 రేషన్ కార్డులు జారీ, 3898 పేర్లు నమోదు, నల్లబెల్లి మండలంలో 79 రేషన్ కార్డులు జారీ, 1162 కార్డులో పేర్లు నమోదు, నర్సంపేటలో 281 కార్డులు జారీ, 2071 పేర్లు నమోదు, నెక్కొండ మండలంలో 800 రేషన్ కార్డులు జారీ, 3183 కార్డులలో పేర్లు నమోదు, పర్వతగిరి మండలంలో 323 కార్డులు జారీ, 1853 కార్డులలో పేర్లు నమోదు, రాయపర్తి మండలంలో 551 కార్డులు జారీ, 2213 పేర్లు నమోదు, సంగె%శీ% మండలంలో 460 కార్డులు జారీ, 1594 కార్డుల్లో పేర్లు నమోదు, వరంగల్ మండలంలో 1662 కార్డులు జారీ, 3988 కార్డులో పేర్లు నమోదు, వర్ధన్నపేట మండలంలో 264 నూతన రేషన్ కార్డులు మంజూరు, 1629 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి మొత్తం 33 వేల 581 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయబడినదని, వీటిలో అర్హత గల వారిని మంజూరు చేయడం జరుగుతున్నదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**జిల్లాలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, స్టీల్ బ్యాంకు కిట్ల పంపిణీ**

**పాల్గొన్న మంత్రి పొన్నం, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





హనుమకొండ జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు.

మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్ ను వాడొద్దు అని కోరారు. నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పేదలకు ఇల్లు రాలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హుల జాబితాను రూపొందించి ఇస్తే తాను వారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ల వరకే ఇల్లు నిర్మాణం చేసుకోవాలన్నారు. ఎక్కువ విస్తీర్ణం లో ఇల్లు కట్టుకొని ఇబ్బందులు పడొద్దని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళా సంఘాల పేర్లతో బస్సులు ఇవ్వనున్నామని, వాటికీ ఓనర్లుగా మహిళా సంఘాలనే చేయబోతున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నిధులు లేకున్నా ప్రజా సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో పథకాలను అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రోగాల బారిన పడతారని, వివోఏలకు స్టీల్ బ్యాంకు ద్వారా స్టీల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు స్టీల్ బ్యాంక్ కిట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎర్రబెల్లి గ్రామం వద్ద నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ములుకనూరులోని రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మొక్కలు నాటారు. తెలంగాణ మోడల్ స్కూల్ ను మంత్రి, కలెక్టర్ లు సందర్శించి ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ముల్కనూరు నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులను మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డివో మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఇతర అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**సంక్షేమ కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది**

**అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ**

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



సంగెం, జూలై 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం హనుమకొండ జిల్లా సంగెం మండలం మరియు ఖిలా వరంగల్ మండలం 17వ డివిజన్ కు చెందిన పేద కుటుంబాలకు అశాలపల్లి క్రాస్ రోడ్ లోని కూచన గార్డెన్స్ నందు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందని, గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు.నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం నిరంతరమైన ప్రక్రియ అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. నాలుగు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులును తీసుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. పరకాల నియోజకవర్గంలో మహిళల అభ్యున్నతి కొరకు మహిళా డైరీ, స్కిన్ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు.

# పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉంది

**రేషన్ కార్డుల జారీతో కుటుంబాలలో ఆనందం కనిపిస్తుంది**

**గత 10 సం. ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు**



గీసుగొండ, జూలై 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం హనుమకొండ జిల్లా గీసుగొండ మండలం మరియు15,16 డివిజన్ లకు చెందిన పేద కుటుంబాలకు పిఎస్ఆర్ గార్డెన్స్ యందు నూతన రేషన్ కార్డులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ చెక్కుల పంపిణీలో ముందంజలో ఉన్నామని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ సెంటిమెంట్తో ప్రజలను రెచ్చగొట్టిన కెసిఆర్ కుటుంబం వారి పాలనలో అందినంత దోచుకున్నారని, ఆంధ్ర నాయకత్వం దోచుకున్న దానికంటే కెసిఆర్ కుటుంబం అధికంగా దోచుకున్నారన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు, పెట్రోల్ పంపులు నిర్వాహణ, పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం సమాజం ఆనందంగా ఉంటుందన్నారు.

# బడే నాగజ్యోతి కి సారే పెట్టిన జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దంపతులు



మంగపేట, జూలై 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామం బాడిస నాగరమేష్ కొత్తగా కట్టిన ఇంటికి ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి రావడం జరిగింది తన ఇంటికి వచ్చిన బడే నాగజ్యోతిని సారే పెట్టి సత్కరించారు. ఆపై నాగజ్యోతికి ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, ఏటూరునాగారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు ఖుర్బాన్ అలీ, తుమ్మ మల్లారెడ్డి, మండల నాయకులు చిలకర్రీ రాజేందర్ గాదె శ్రీనివాస్ చారి, కోరెం సంతోష్, ముకుందం నూతులకంటి, తిమ్మం పేట గ్రామం అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, మునిగెల నరేష్ పాల్గొన్నారు

# గుంటి కుమారస్వామిని పరామర్శించిన జంగా రాఘవ రెడ్డి



కాజిపేట, జూలై 18 (తీన్మార్ న్యూస్): కాజిపేటలో 63వ డివిజన్ కు చెందినా మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి సతీమణి గుంటి కనక ధారా నిన్న రాత్రి మరణించడం జరిగింది. విషయ తెలుసుకున్న తెలంగాణా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి గుంటి కుమారస్వామి సతీమణి గుంటి కనక ధారా భౌతిక ఖాయానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి తన ప్రఘాడ సానుభూతిని తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతున్ని కోరారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అభ్యర్థులు దొరకరు..

## చల్లా ధర్మారెడ్డి.. మాజీ ఎమ్మెల్యే పరకాల కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన విస్తృతస్థాయి సమావేశం





పరకాల, జూలై 18 (తీన్మార్ న్యూస్): బోగస్ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగెత్తిపోయారని వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో పరకాల మరియు నడికుడ మండలాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తల అనుభవాలను మాజీ ఎమ్మెల్యేతో పంచుకున్నారు. గ్రామాల్లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్యాయం చేసి మోసం చేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులకు ఇస్తానన్న రూ.500 బోనస్ ఇవ్వలె.. రైతు భీమా ఎగవేత..రైతుబంధు ఎగ్గొటింది.. రైతు పండించిన ధాన్యానికి మద్దతు ధర కేటాయించకపోవడమే కాకుండా ధాన్యం కొనుగోలు సకాలంలో చేయక చేతికందిన పంట వర్షానికి తడిసి ముద్దయితే కనీసం రైతును ఓదార్చలే ఈ కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు. కాంగ్రెస్ అంటేనే కరువు.. ఆరుగాలం కష్టంచేసే రైతన్నలకు ఎరువులు కోసం ఉదయం నుండి పడిగాపులు కాస్తూ రైతుల అవస్థలు పడుతున్నారు. చెప్పులను క్యూ లైన్లో పెట్టి రైతులు, మహిళా రైతుల ఇబ్బందులు పడుతున్నారు.పొలం పనులు వదులుకొని రోజంతా తిప్పలు పడితే, రెండు యూరియా బస్తాలే ఇస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులు ఎందుకివ్వరని రైతులు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. అన్నం పెట్టె రైతన్నలపై అక్రమ కేసులు పెట్టింది ఈ ప్రభుత్వం.కనీసం వ్యసాయానికి ఎరువులు అందివ్వని ఈ చేతకాని ప్రభుత్వం గద్దె దిగాలన్నారు. 50 సార్లు ఢిల్లీ వెళ్లి 50 బస్తాల యూరియా తీసుకురాలేదు ముఖ్యమంత్రి. ఎరువుల సరఫాలో ఈ ప్రభుత్వం విఫల చెందింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటలకు తావులేదు.రైతులకు కావాల్సిన ఎరువులను ముందస్తు ప్రణాళికతో అందుబాటులో ఉంచిన ఘనత కేసీఆర్ ది. తెలంగాణ ప్రధాన సమస్యగా మారిన నీటి సమస్యను శాశ్వతముగా పరిష్కరించేందుకు దేశానికే తలమానికంగా నిలిచేలా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించి తెలంగాణ సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు కేసీఆర్.కేవలం రాజకీయ కక్షసాగింపుకు నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ కూలిందని దుష్ప్రచారం చేసి వదిలేసింది. నేడు వర్షాలు లేక రాష్ట్రంలో పరిస్థితులు ఎలా మారినాయి ప్రజలు గమనించాలి. కేసీఆర్ పాలనలో మండుటెండల్లో నిండుకుండలా చెరువులు మత్తళ్లు తొక్కిన రోజులను ప్రజలు గుర్తుచేసుకోవాలి. చంద్రబాబు నాయుడుతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం పెట్టుకొని తెలంగాణ నీటి బొట్టు ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నారు. మన నీళ్ళ కోసం మరో ఉద్యమం- ప్రజా పోరాటానికి తెలంగాణ సన్నద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొంది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్లను పెంచి ఇస్తామని ఎన్నికల్లో గప్పాలు కొట్టిన రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచుడు ఏమోగానీ ఉన్న పెన్షన్లే రెండు నెలలు ఎగ్గొట్టిండు ప్రజలను మోసం చేసిండు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లా కలెక్టర్ల సమక్షంలో అర్హులైన వారందరికీ గృహలక్ష్మి పథకంలో 3000 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది.ఇండ్లు నిర్మాణం కూడా లబ్ధిదారులు ప్రారంభించారు. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వారి అనుచరులకు, కార్యకర్తలకు ఇండ్లు ఇవ్వాలనే నెపంతో గృహలక్ష్మి లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వపోకా అవి రద్దు చేసింది. గృహలక్ష్మి లబ్ధిదారులందరు కోర్టును ఆశ్రయించగా కోర్టు వారికి మద్దతుగా నిలిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చివాట్లు పెట్టింది. వెంటనే గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు చెల్లించాలని కోర్టు ప్రభత్వాన్ని ఆదేశించింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ల సహకారంతో నియోజకవర్గ ప్రజల మద్దతుతో దేశానికే తలమానికంగా నిలిచేలా కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ఏర్పాటుచేయడం జరిగింది. వస్త్ర పరిశ్రమకు ఏర్పాటుకు సంహరించి భూములు ఇచ్చిన రైతులను బిఆర్ఎస్ ప్రభుత్వం అక్కున చేర్చుకుంది. ఎకరాకు మంచి ధర ఇచ్చి,వంద గజాల ప్లాట్ ఇవ్వడం జరిగింది. సుమారు 1000 కోట్లతో వస్త్ర పరిశ్రమలో అభివృద్ధి పనులు చేశాము. ఆ వస్త్ర పరిశ్రమలో బిఆర్ఎస్ హయాంలో నెలకొన్న కంపెనీలు తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేసిందేమి లేకపోగా.. పలు కంపెనీలు ఒప్పందాలు రద్దు చేసుకొని వెళ్లిపోయాయి. %దీ=వా% ప్రభుత్వ హయాంలో పేదింటి విద్యార్థులకు కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా పనిచేసింది. రాష్ట్రంలో 100 గురుకులాలు ఉంటే 1022 పెంచిన ఘనత కేసీఆర్ గారిది.ఉన్నవాళ్ల పిల్లలు తినే సన్నబియ్యమే గురుకులాల్లో చదివే పేద విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నంపెట్టిన ఘనత కేసీఆర్ ది. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గురుకులాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. విద్యార్థులకు కనీసం మంచి భోజనం, కనీస వసతులు కల్పించడంలో విఫలమయ్యారు. ఫుడ్ పాయిజనింగ్ తో కొంతమంది. గురుకులాల్లో నెలకొన్న వివిధ సమస్యలతో ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందిన ఘటనలు చాలా ఉన్నాయి. గురుకులాల్లో ఇంత జరిగిన కనీసం సీఎం రేవంత్ రెడ్డి స్పందించక పోవడం విచారకరం. పల్లెలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పల్లెప్రగతి కార్యక్రమం కేసీఆర్ చేపట్టారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, నూతన గ్రామపంచాయతి భవనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు నిర్మాణాలు, జిపిలకు ట్రాక్టర్లు, ట్రాలీలో, ట్యా%శీ%కర్లు, నర్సరీలు, పల్లెప్రకృతివనాలు ఏర్పాటు, గ్రామానికి అనుసంధానంగా ఉండే రోడ్లు, అంతర్గత రోడ్లు నిర్మాణం చేసి కనీవినీ ఎరగని రీతిలో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ ది. నేడు కాంగ్రెస్ హయాంలో కనీస పారిశుధ్య పనులు చేయించేవారు లేరు,జిపి సిబ్బందికి జీతాలు లేవు, ట్రాక్టర్లకు పోయడానికి డీజిల్ లేదు. పల్లె ప్రకృతివనాలాలను, వైకుంఠధామాలను శుభ్రం చేసేవారు లేరు. గతంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు అన్ని అనుమతులతో మొరం వాడుతుంటే గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నాయకులు నేడు అదే మొరం అక్రమంగా అమ్ముకుంటూ ఒక మాఫియాగా మారి ట్రిప్పుకు ఇంత వసూళ్లు చేస్తున్నారు. పేదవాడు ఇంటికి కావాలంటే సవాలక్ష అనుమతులు అడిగే అధికారులు ఈ మాఫియాకు కొమ్ముకాస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికోసం అప్పోసొప్పోచేసి పనులు చేస్తే 18 నెలలుగా వారికీ బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఈ ప్రభుత్వానికి వారి ఉసురు తాకుతుంది. బడా కాంట్రాక్టర్లకు పర్శంటేజీలు తీసుకొని వేలకోట్ల బిల్లులు మంజూరుచేస్తూ.. గ్రామాల అభివృద్ధికోసం పనిచేసిన వారికి ఎందుకివ్వరు.వారి కుటుంబంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. వారి కుటుంబంలో ఎవరికైనా ఏమైనా జరిగితే అందుకు పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదే.వెంటనే సర్పంచుల బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న. బోగస్ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే స్థానిక సంస్థ ఆ పార్టీకి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మోసపూరిత ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకంపోయింది. మళ్లీ వీళ్ళ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటడం ఖాయమని అన్నారు.అందుకోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి. కార్యకర్తలు ఎవరి బెదిరింపులకు, కేసులకు భయపడాల్సిన పనిలేదు. మీకు అండగా నేనుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలం. ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారు. వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు. మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు. మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు

### పోలీస్ స్టేషన్లో ఇంకుడు గుంత ను నిర్మించిన కలెక్టర్, డీసీపీ






జనగామ జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): మన జిల్లా మన నీరులో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లో చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఇంకుడు గుంత నిర్మాణం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ అనేది ఒక సామజిక బాధ్యత అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు విరివిగా నిర్మించుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా.. పర్యావరణంలో మార్పులు వస్తుంటాయాని... ఈ భూగర్భ జల మట్టం ప్రమాద స్థాయికి చేరక ముందే.. మేల్కొని భూగార్భ జల మట్టాన్ని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ఇందుకుఇంకుడు గుంతలుఒక మార్గమని.. ఈ కార్యక్రమాన్ని వ్యక్తి గతంగా, సామాజిక పరంగా భారీ ఎత్తున చేపట్ట గలిగితే భవిష్యత్ తరాలకు కలుషితం లేని నీరు, స్వచ్ఛమైన నీరును అందించగలుగుతామన్నారు. మన జిల్లా మన నీరులో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు మొదలగు వాటిలో ఇంకుడు గుంత నిర్మాణం చేపట్టామని.. ఇదే విధంగా ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత ఉండేలా ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నిర్మాణం చేపట్టాలన్నారు. అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ పల్లి సి ఐ, ఎస్ ఐ, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### జిల్లా (ఇన్చార్జి) వ్యవసాయ శాఖ అధికారి



మహబూబాబాద్ జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదికలో జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మండల విస్తరణ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలు అమలుపై శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే కార్యక్రమాలు పథకాల అమలుకు క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతు భరోసా, రైతు బీమా, ఫార్మర్ రిజిస్ట్రీ విత్తనాల మినీ కిడ్స్ పంపిణీ, విత్తన ఉత్పత్తి కింద ఇవ్వబడిన మేలైన కిడ్స్ తదితర కార్యక్రమాల పట్ల రైతులకు సేవలు అందించాలనీ సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు పురుగుల మందుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి యూరియా, డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, తదితర ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాల్సిందిగా ఆదేశించారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో ప్రైవేటు డీలర్స్ దగ్గర ఉన్న యూరియా, డిఏపి, పొటాష్, సింగల్ సూపర్ ఫాస్ట్, ల స్టాక్ లను తనిఖీ చేస్తూ ఉండాలని, ఎవరైనా అధిక ధరలు, కల్తీ విత్తనాలు ఎరువులు, అమ్మిన యెడల ప్రభుత్వం సూచించిన ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. టెక్నికల్ ఏవో విజ్ఞాన్, మోహన్ రాజు, జావిద్ ఖాన్, టెక్నికల్ ఏ డి ఏ మురళి, ఏడిఏ విజయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు

## ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులు అవుదాం

### అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





వరంగల్ జిల్లా, జూలై 18 (తీన్మార్ న్యూస్): మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ

మాజి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూలి బల్దియా తరఫున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌజ్‌లో శిశుపాలుడు

**దుబాయ్‌లో కేదార్‌నాథ్‌తో ఉన్న సంబంధం ఏమిటో**

**నీటి పంపకాలపైచర్చ జరిగితే ఎందుకీ విమర్శలు**

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల**



**హైదరాబాద్, జులై 18 :** సీఎం రేవంత్‌రెడ్డి దెబ్బకు కుదేలై మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి మరింత దోచుకుంటామని కలలుగన్న కేసీఆర్ కుటుంబం ఆలోచనలను ప్రజలు ముందే గ్రహించి.. వారిని ఇంటికి పంపారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చామల మాట్లాడారు.కేదార్ అనే వ్యక్తి దుబాయ్‌లో డ్రగ్స్ కారణంగా చనిపోయినట్లు తేలింది. ఆయనకు కేటీఆర్‌కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దుబాయ్‌లో కేదార్‌తో పెట్టుబడులు పెట్టించిందెవరు? సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల్లో తప్పేముందని అన్నారు. గతంలో పదేళ్లు చర్చ లేకుండా అసెంబ్లీ నడిపారు. గతంలో జీవోలపై మంత్రులకే తెలియకుండా చేశారు. ఇప్పుడు రచ్చ, చర్చ అని ఆరోపణలు చేస్తున్నారు. కేంద్ర జలశక్తి శాఖ ఇరురాష్ట్రాల సీఎంలను దిల్లీకి పిలిపించింది. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలపై నెలకొన్న సమస్యలపై చర్చించేందుకే వారిని రప్పించినట్లు- ప్రెస్‌నోట్‌కూడా విడుదల చేసింది. దానిని పక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు గురించి చర్చించారంటూ బిఆర్ఎస్ నేతలు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఊదరగొట్టారు. ఇలా చేయడం సరికాదని చామల పేర్కొన్నారు. ఈ మేరకు దుష్ప్రచారం చేయడాన్ని కేటీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేండ్లు అబద్దాలు ఆడిన శిశు పాలుడు పామ్ హౌస్ లో పడుకుండు.. కేటీఆర్ రెండు వేసుకొని ఖమ్మం పోయినట్లు ఉండు అని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తొందరగా ఐదేండ్లు పూర్తి కావాలని కేటీఆర్ తహతహలాడుతుండని , రేవంత్ రెడ్డి లీకు వీరుడా.. గ్రీకు వీరుడా.. అనేది ఫామ్ హౌస్ కు పోయి మీ నాయనను అడుగు చెప్తడు అని ఆయన వ్యాఖ్యానించారు. వైట్ ఛాలెంజ్ చేసి వెంట్రుకలు, కిడ్నీ, లివర్ ఇస్తా అని ఇచ్చి ఉంటే ఈ డౌట్ వచ్చేది కాదని, కేదార్ తో హైలైట్ పబ్ పెట్టించింది ఎవరు అని అన్నారు. అంతేకాకుండా.. ప్రగతి భవన్ లో ఉండి ప్రగతి లేని పాలన చేశారని, కనీసం మంత్రులకు చెప్పకుండా జీవోలు విడుదల చేశారన్నారు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. బనకచర్ల మీద చర్చ జరగలేదని రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పిండని కేటీఆర్ అంటుండని, రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల మీద చర్చ అని కేంద్ర జలశక్తి లేక విడుదల చేసిందన్నారు. మీ అయ్య లెక్క అపెక్స్ మీటింగ్ కు పోకుండా తప్పించుకోలేదని, వ్యాపారం కోసం దోచుకుందామని ఫోన్ ట్యాప్ చేసిండు అనుకున్నా అని, సొంత చెల్లె ఫోన్ కూడా ట్యాప్ చేసిన దుర్మార్గుడు కేటీఆర్ అని ఆయన మండిపడ్డారు. లోకల్ బాడీ ఎన్నికలో 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ పాస్ అయినా కాకున్నా బీసీలకు 42శాతం ఇస్తా అని చెప్పగలవా?దమ్ముందా కేటీఆర్ నీకు? అని ఆయన సవాల్ విసిరారు.

# పిడుగుపాటుకు కొడుకు మృతి

**ఎగిరి అవతల పడ్డ తండ్రి**

**జయశంకర్ భూపాలపల్లి, జులై 18:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో పిడుగుపడి యువకుడు మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లారం గ్రామంలో మొగిలయ్య, సునీత అనే దంపతులు నివసిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు నాగరాజు డిప్లొమా పూర్తి చేసి ఇంటి వద్ద తండ్రికి పొలం పనులకు సహాయం చేసేవాడు. బోరు మోటర్‌ను వెలికి తీసేందుకు తండ్రితో కలిసి నాగరాజు మానేరు నదిలోకి వెళ్లాడు. బోరులోని మోటార్‌ను బయటకు తీస్తుండగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుంది. భారీ శబ్ధంతో నాగరాజుపై పిడుగు పడడంతో అతడు ఘటనా స్థలంలో మృతి చెందాడు. తండ్రి మొగిలయ్య ఎగిరి రెండు మీటర్ల దూరంలో పడ్డాడు. ఈ ప్రమాదంలో మొగిలయ్య కాలుకు గాయాలయ్యాయి. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# కర్నాటక సీఎం సిద్దరామయ్య కీలక నిర్ణయం

**అభివృద్ధి కింద ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్**



**బెంగళూరు,జులై18 :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక నిర్ణయం తీసుకున్నారు. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ.50 కోట్ల గ్రాంట్ విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలంతా ఆనందంగా ఉన్నారు. నియోజకవర్గంలో తము కోరుకున్న విధంగా పనులు చేసుకోవచ్చని భావిస్తున్నారు. అయితే పార్టీలో అంతర్గతంగా జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు సీఎం అంగీకరించారు. తమ నియోజవర్గాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు సరిపోవడం లేదని కర్ణాటక పార్టీ ఇంఛార్జి రణదీప్ సూర్జేవాలా వద్ద ఇటీ-వల ఎమ్మెల్యేలు మొరపెట్టు-కున్నారు. బెంగళూరులోని పార్టీ ఆఫీస్‌లో విడివిడిగా ఒక్కో ఎమ్మెల్యే ఆయనతో మాట్లాడారు. నిధుల జాప్యంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన ప్రాజెక్టులు కుంటు-పడుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని సూర్జేవాలా సీఎం, డిప్యూటీ- సీఎం డీకే శివకుమార్ దృష్టికి తీసుకెళ్లినట్లు- తెలుస్తోంది. దీనిపై అంతర్గతంగా జరిగిన చర్చ అనంతరం.. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేటాయింపుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. దీంతో ప్రతి ఎమ్మెల్యే రూ.50 కోట్ల గ్రాంట్‌ను పొందనున్నారు.ఇదిలా ఉంటే.. నిధుల విడుదలలో జాప్యంపై ఎమ్మెల్యేల్లో కొద్దికాలంగా తీవ్ర అసహనం నెలకొంది. ఈ విషయమై గత నెల కాగ్వాడ్ ఎమ్మెల్యే రాజు కగే.. సొంత ప్రభుత్వంపై బహిరంగంగా అసహనం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు ముందుకు సాగడంలేదని, ఈ వైఫల్యంపై తాను నిరాశ చెందానని విమర్శలు చేశారు. అలాగే రాజీనామాకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలోనే తాజా నిర్ణయం వెలువడింది. ఇదిలా ఉంటే.. కొద్దిరోజులుగా కర్ణాటక రాజకీయాలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని ప్రచారం జరుగుతుండటం, అగ్రనాయకులు వాటిని తోసిపుచ్చుతున్న పరిణామాలు చోటుచేసుకుం టున్నాయి. మరోపక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యేల మద్దతు కోసం ముఖ్యమంత్రి, డిప్యూటీ- సీఎంలు బేరసారాలు మొదలుపెట్టారని భాజపా ఆరోపిస్తోంది.

# కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

**రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన**

**రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా**

**కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్**



**హైదరాబాద్, జులై 18:** కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్, హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సె-టైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ- ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టు-కోవాల్సిన అవసరం మాకేంటి? కేటీ-ఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీ-ఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటు-ంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీ-ఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లు-న్నారన్నారు. ఫస్ట్ -టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

**విచారణ నిలిపివేయాలన్న**

**పిటిషన్ కొట్టివేసిన సుప్రీం**

**న్యూఢిల్లీ, జులై 18:** భూములకు ఉద్యోగాల కుంభకోణంలో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

# కౌలు రైతులపై వివక్ష

**హక్కుల కోసం రైతుల ఆందోళన**



**ఏలూరు,జులై18 :** వ్యవసాయం గిట్టుబాటుకాక, ప్రైవేటు అప్పులతో రుణగ్రస్తులై విధిలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న కౌల్దార్లను అసలు రైతులుగానే గుర్తించట్లేదు. పంటల ఉత్పత్తిలో, ఏపీలో 16 లక్షల మంది కౌలు రైతులుంటారని ప్రభుత్వమే లెక్కలేసింది. 20 లక్షలకు పైమాటేనని రైతుసంఘాలు చెబుతున్నాయి. కౌలు రైతులకు సంస్థాగత పరపతి కల్పించే విషయంలో ప్రభుత్వాల వైఫల్యం ఆనవాయితీగా వస్తుండగా కౌలు రైతులకు బ్యాంక్ రుణాలని ప్రతి ఏటా చెబుతున్నా అమలు కావడం లేదన్నారు. వ్యవసాయంలో మార్కెట్ శక్తుల ఆధిపత్యం పెరగడం, భూసంస్కరణలు జరగకపోవడం వలన ఏపీలో కౌలు రైతుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. అంచనా వేసిన మేరకైనా సర్కారు కౌలు రైతులను గుర్తించి బ్యాంకు రుణాలిప్పించిందా అంటే అదీ లేదు. కౌలు రైతులు తమ హక్కుల కోసం దశాబ్దాల తరబడి పోరాడుతున్నారు. తమకు కనీసం సంస్థాగత పరపతి, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరుతున్నారు. ప్రభుత్వాల చిన్నచూపునకు బ్యాంకుల సహాయ నిరాకరణ తోడవడంతో వ్యవసాయ పెట్టుబడుల కోసం కౌలు రైతులు పడుతున్న అగచాట్లు పడుతున్నారని కౌలురైతుల సంఘం నాయకుడు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చినా తమకు అండగా ఉండడం లేదన్నారు. రైతుల స్థితిగతులపై అధ్యయనం చేసిన జయతిఘోష్, కోనేరు రంగారావు కమిటీలు కౌల్దార్లకు బ్యాంక్ రుణాలిప్పించాలని సిఫారసు చేసినా పెద్దగా ఫలితం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కౌల్దార్లకు రుణ అర్హత కార్డు జారీకి చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి. నేటికీ గ్రామాల్లో భూస్వాములు, పెత్తందార్ల ఆధిపత్యం కొనసాగుతున్నందున కౌల్దార్లుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేదలకు కార్డులు రావట్లేదన్నారు. బ్యాంకులు కౌలు రైతుల రుణాలే ఎన్‌పిఏలుగా పేర్కొంటే ప్రభుత్వం కూడా దానిని అంగీకరించడం సరికాదని శ్రీనివాస్ అన్నారు. రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెట్టింది. వడ్డీ మాఫీ, వడ్డీ రాయితీ పథకాల గురించి చెప్పనవసరం లేదు. ఎల్ఇసి లేని వారికి సాగు ధృవీకరణ పత్రాలన్నా పెద్దగా ఉపయోగం లేదు.

# దేవాదులపై రాజకీయ రగడ

**నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని**

**మరునాడే నీటి విడుదల**

**పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర**



**జనగామ,జులై 18 :** దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాలతండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాడుతోందని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకి మేలు చేసిందని ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పుకొచ్చారు. కాగా.. పాలకుర్తిలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. దేవాదుల నుంచి నీటి విడుదలపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాటర్ వార్ కొనసాగుతోంది. దేవాదుల నీటిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మధ్య రాజకీయ రగడ రాజుకుంది. దేవాదుల నీటి విడుదలపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు మధ్య దేవాదుల నీటి పంచాయతీ రగులుతోంది. దేవాదుల నీటి విడుదలపై గురువారం అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమావేశం అయ్యారు. నీటిని విడుదల చేయాలని అధికారులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలోనే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.



# పంత్ మాంచెస్టర్ టెస్ట్ ఆడతాడా?

## ఫిట్‌నెస్ పై నెలకొన్న సందిగ్ధత

లార్డ్స్ టెస్ట్‌లో 22 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, భారత జట్టుకు మరో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, జట్టు స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ వేలికి గాయం. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్ట్ సందర్భంగా జస్ప్రీత్ బుమ్రా వేసిన బౌన్సర్ పంత్ వేలికి తగిలింది, దీని కారణంగా అతను మొత్తం మ్యాచ్‌లో వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు అతని ఫిట్‌నెస్ గురించి సందిగ్ధత నెలకొంది. టీమ్ ఇండియా సహాయక కోచ్, రయాన్ టెన్ డోషేట్ గురువారం నాడు పంత్ ఫిట్‌నెస్ గురించి అప్‌డేట్ ఇచ్చారు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పంత్ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తాడని, అయితే అతని వికెట్ కీపింగ్ పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదని ఆయన స్పష్టం చేశారు. టెన్ డోషేట్ మాట్లాడుతూ, "రిషబ్ లార్డ్స్ టెస్ట్‌లో వేలికి గాయంతో రెండు ఇన్నింగ్స్‌లలోనూ బ్యాటింగ్ చేశాడు. ఇప్పుడు అతని వేలి గాయం కాస్త తగ్గింది. మునుపటి కంటే మెరుగ్గా ఉంది. అతను మాంచెస్టర్‌లో అందుబాటులో ఉంటాడని మేము ఆశిస్తున్నాము. బ్యాట్స్‌మెన్‌గా అతని ఆడటం దాదాపు ఖాయం, కానీ కీపింగ్ గురించి తుది నిర్ణయం త్వరలో తీసుకుంటాం." అని అన్నారు. లార్డ్స్ టెస్ట్‌లో గాయపడిన రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు, దీనివల్ల భారతదేశం ప్లేయింగ్ 11లో సమతుల్యత దెబ్బతింది. జట్టు నిర్వహణ ఇప్పుడు అలాంటి పరిస్థితులను మళ్లీ కోరుకోవడం లేదు. అందుకే పంత్ వికెట్ కీపింగ్ విషయంలో ఎటువంటి రిస్క్ తీసుకోకూడదని భావిస్తున్నారు. టెన్ డోషెట్ మాట్లాడుతూ, "కీపింగ్ అతనే చేయాలని అనుకుంటున్నాం. మ్యాచ్ మధ్యలో జట్టు మళ్లీ కీపర్‌ను మార్చాలని మేము కోరుకోవడం లేదు. అందుకే మేము జాగ్రత్తగా ఉంటున్నాం." అని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాచారం ప్రకారం, రిషబ్ పంత్ తన గాయంతో ఎటువంటి ప్రాక్టీస్ చేయలేదు. వేలికి విశ్రాంతి ఇవ్వడం మంచిదని భావించాడు. మాంచెస్టర్ టెస్ట్‌కు ముందు పూర్తిగా ఫిట్‌గా ఉండటమే దీని లక్ష్యం. అతను ఫిట్‌గా ఉంటే, మాంచెస్టర్ టెస్ట్‌లో ఆడతాడు. రెండు పాత్రలను(కీపింగ్, బ్యాటింగ్) పోషించవచ్చు. ప్రస్తుతం భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-2తో వెనుకబడి ఉంది. అటువంటి పరిస్థితిలో, పంత్ ఉండటం జట్టుకు నిర్ణయాత్మకంగా మారవచ్చు, అది బ్యాట్‌తో పరుగులు సాధించడం లేదా స్టంప్స్ వెనుక అద్భుతాలు చేయడం. మాంచెస్టర్ టెస్ట్ ప్లేయింగ్ 11లో పంత్ పేరు దాదాపు ఖాయమని భావిస్తున్నారు, కానీ అతను వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా, లేదా జట్టు మరే ఇతర ప్రత్యామ్నాయంతో బరిలోకి దిగుతుందా? తుది ఫిట్‌నెస్ పరీక్ష తర్వాతే దీనిపై నిర్ణయం తీసుకుంటారు. భారత జట్టు ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. సాయి సుదర్శన్ బంతిని అర్ష్‌దీప్ వైపు ఆడాడు, ఆపడానికి ప్రయత్నిస్తుండగా అతని ఎడమ చేతికి గాయమైంది. టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్చేట్ అర్ష్‌దీప్ గాయాన్ని ధృవీకరించాడు. డ్యూచ్ మాట్లాడుతూ, 'బౌలింగ్ చేస్తున్నప్పుడు బంతి అతని(అర్ష్‌దీప్) చేతికి తగిలింది. బంతిని ఆపడానికి ప్రయత్నిస్తుండగా అర్ష్‌దీప్ చేయికి గాయపడింది' అని అన్నారు. అసిస్టెంట్ కోచ్ ఇంకా మాట్లాడుతూ, 'గాయం ఎంత పెద్దతో చూడాలి. వైద్య బృందం అతన్ని డాక్టర్ వద్దకు తీసుకెళ్లింది, అతనికి కుట్లు అవసరమా లేదా అని చూద్దాం. రాబోయే కొన్ని రోజులు మన తదుపరి ప్రణాళికకు ముఖ్యమైనవి కానున్నాయి'. అన్నారు.

# సంపదను సృష్టించడంలో రారాజు బీసీసీఐ




క్రికెట్ రిచెస్ట్ క్రికెట్ బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) చరిత్ర సృష్టించింది. సంపదను సృష్టించడంలో మరోసారి రారాజుగా నిలిచింది. క్రికెట్ పెద్దన్నగా ప్రపంచాన్ని శాసిస్తున్న బీసీసీఐ.. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా రూ. 9,741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో సగం కంటే ఎక్కువ ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) ద్వారానే రావడం గమనార్హం. ప్రస్తుతం బీసీసీఐ వద్ద సుమారు రూ. 30 వేల కోట్లు సేవింగ్స్‌గా ఉండగా.. వీటి మిత్తి(వడ్డీ) ద్వారానే ఏడాదికి బోర్డు ఖాతాలో రూ. 1000 కోట్లు జమవుతున్నాయి. ప్రస్తుతం ఈ లెక్కలు క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరుస్తున్నాయి. బీసీసీఐకి ఐపీఎల్ బంగారు బాతుగా మారింది. బోర్డు ఆర్జించిన వార్షిక ఆదాయంలో ఐపీఎల్ వాటా 59 శాతంగా ఉంది. ఈ క్యాష్ రిచ్ లీగ్ ద్వారానే రూ. 5,761 కోట్లు బోర్డు ఖాతాలో చేరాయి. 2007లో ప్రారంభమైన ఐపీఎల్..బీసీసీఐ తలరాతను పూర్తిగా మార్చేసింది. కేవలం ప్యూయర్ షిప్, ప్రతిభ కలిగిన ఆటగాళ్లను వెలికి తీయడమే కాకుండా ఆర్థికంగా బోర్డుకు కీలకంగా మారింది. ఈ టోర్నీ మీడియా హక్కుల ద్వారానే బీసీసీఐ కోట్ల రూపాయాలను ఆర్జిస్తోంది. ప్రతిభ కలిగిన దేశవాళీ ఆటగాళ్లకు కూడా ఐపీఎల్ ఓ వేదికగా మారింది. సీజన్ సీజన్‌కు మరింత అభివృద్ధి చెందుతూ బ్రాడ్‌కాస్టర్స్, స్పాన్సర్స్ నుంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంటుంది. పీఎల్ కానీ మీడియా హక్కుల ద్వారా బోర్డు అదనంగా రూ. 361 కోట్లను ఆర్జించింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్ ద్వారా బోర్డుకు రూ. 378 కోట్లు వచ్చాయి. రూ. 30వేల కోట్ల సేవింగ్స్ నుంచి దాదాపు రూ. 1000 కోట్ల వడ్డీ వచ్చింది. ఏడాది ఏడాదికి బీసీసీఐ ఆదాయం పెరుగుతుందే తప్పా తగ్గడం లేదు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ. 4,360 కోట్లు ఆర్జించిన బీసీసీఐ.. 2022-23లో రూ. 6820 కోట్లను రాబట్టింది. ఇప్పుడు ఏకంగా రూ.9,741.7 కోట్లను ఆర్జించింది. గత రెండేళ్లలో బీసీసీఐ ఆదాయం రూ.5 వేల కోట్లు పెరిగింది. ఐపీఎల్ మీడియా రైట్స్, కమర్షియల్ ఒప్పందాలతోనే ఈ పురోగతి సాధ్యమైంది.

# ఇషాన్ కిషన్‌కు సన్‌రైజర్స్ గుడ్ బై?



ఐపీఎల్ 2025 సీజన్‌లో తీవ్రంగా నిరాశపర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అప్‌కమింగ్ సీజన్‌పై ఫోకస్ పెట్టింది. టైటిలే లక్ష్యంగా జట్టును తయారు చేస్తోంది. ఇప్పటికే కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ పేసర్ వరుణ్ ఆరోన్‌ను నియమించింది. జట్టు ప్రక్షాళనపై కూడా ఫోకస్ పెట్టింది. జట్టులో కొనసాగించే ఆటగాళ్లతో పాటు రిలీజ్ చేసే ఆటగాళ్ల జాబితాను రూపొందిస్తోంది. రిటెన్షన్ ప్రక్రియకు ముందే ట్రేడింగ్ విండో ద్వారా ఆటగాళ్లను మార్చుకునే వెసులు బాటు కూడా పరిశీలిస్తోంది. ట్రేడింగ్ విండో ద్వారా కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను జట్టులోకి తెచ్చుకోవాలని సన్‌రైజర్స్ భావిస్తున్నట్లు జాతీయ మీడియాలో పలు కథనాలు వచ్చాయి. వెంకటేష్ అయ్యర్‌కు బదులు ఇషాన్ కిషన్‌ను ఇచ్చేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరోవైపు వెంకటేశ్ అయ్యర్‌ను వదులుకునేందుకు కేకేఆర్ ట్రేడింగ్ విండో ఓపెన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్.. రూ. 23.75 కోట్ల భారీ దరకు కొనుగోలు చేసింది. కానీ అతను దారుణంగా విఫలమయ్యాడు. 20 పరుగుల సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. మరోవైపు ఇషాన్ కిషన్ 354 పరుగులు చేశాడు. ఇందులో ఓ సెంచరీ ఉంది. అయితే చాలా మ్యాచ్‌ల్లో ఇషాన్ కిషన్ విఫలమయ్యాడు. అతని వైఫల్యం సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయవకాశాలను ప్రభావితం చేసింది. క్యాష్ డీల్ ద్వారా వెంకటేష్ అయ్యర్ తీసుకోవడానికి సన్‌రైజర్స్ ప్రయత్నం చేయవచ్చని కూడా ప్రచారం జరుగుతోంది. ట్రేడింగ్ ద్వారా సంజూ శాంసన్ తీసుకోవాలని సీఎస్‌కే ప్రయత్నిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. రిషభ్ పంత్ కోసం ఢిల్లీ ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ కథనాలపై సంబంధిత ఫ్రాంచైజీలు ఇప్పటి వరకు ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆటగాళ్లను ఒక జట్టు నుంచి మరో జట్టుకు పరస్పర అంగీకారంతో మార్చుకోవడాన్ని ట్రేడింగ్ అంటారు. ఐపీఎల్‌లో ట్రేడింగ్ రెండు దశల్లో జరుగుతుంది. తొలి దశ.. ఐపీఎల్ సీజన్ ముగిసిన ఏడు రోజుల తర్వాత ట్రేడింగ్ విండో ఓపెన్ అవుతుంది. తదుపరి సీజన్ కోసం వేలం నిర్వహించే వారం రోజుల ముందుకు వరకు ఇది కొనసాగుతోంది. ఈ సమయంలో ఫ్రాంచైజీలు.. ఆటగాళ్ల కోసం సంప్రదింపులు జరుపుకోవచ్చు. రెండో దశ.. ఐపీఎల్ వేలం ముగిసిన మరుసటి రోజు ఓపెన్ అవుతుంది. తదుపరి ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి 30 రోజుల ముందు వరకు కొనసాగుతోంది. ఆల్-క్యాష్ డీల్స్ : ఒక జట్టు కావాల్సిన ఆటగాడి కోసం అతని పాత జట్టుకు డబ్బు చెల్లిస్తుంది. గతంలో హార్దిక్ పాండ్యా(గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబైకి), కామెరూన్ గ్రీన్(ముంబై ఇండియన్స్ నుంచి ఆర్‌సీబీ) వంటి ఆటగాళ్ల ట్రేడ్‌లు ఈ విధంగానే జరిగాయి. ప్లేయర్ స్వాప్స్: రెండు జట్లు ఆటగాళ్లను ఒకరికొకరు మార్చుకుంటాయి. దేవదత్ పడిక్కల్, ఆవేశ్ ఖాన్ ఇలానే ఒక జట్టు నుంచి మరొక జట్టుకు మారారు. ఆటగాడిని ట్రేడ్ చేసినప్పుడు సదరు ఆటగాడి ధరను టీమ్ సాలరీ పర్స్ నుంచి కట్ చేస్తారు. అదే సమయంలో విక్రయించే జట్టుకు ఆ మొత్తం జమవుతుంది. అవసరమైతే ఎక్కువ జీతం ఇవ్వడానికి కూడా ఫ్రాంచైజీలు సిద్ధపడుతాయి. అయితే ఇందుకు బీసీసీఐ అనుమతి అవసరం. విదేశీ ఆటగాళ్లను ట్రేడ్ చేయాలంటే వారి దేశ క్రికెట్ బోర్డుల అనుమతి అవసరం.



# నితీశ్‌కుమార్‌రెడ్డికి కెప్టెన్‌గా ప్రమోషన్

ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్‌ఇండియా స్టార్ ఆల్ రౌండర్ నితీశ్‌కుమార్ రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బ్యాటింగ్‌లో నితీశ్‌రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఇన్నింగ్స్ రాకపోయినా, బౌలింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు వికెట్ పడగొట్టి బ్రేక్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టులోనూ నితీశ్ జట్టులో ఉండడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదిలా ఉండగా, నితీశ్?కు మరో అద్భుతమైన అవకాశం వచ్చింది. అతడు తాజాగా కెప్టెన్?గా ఎంపికయ్యాడు. ఇక నితీశ్ కూడా కెప్టెన్‌గా జట్టును ముందుకు నడిపించనున్నాడు. మరి నితీశ్ కెప్టెన్‌గా ఎలా ఎంపికయ్యాడు. రీసెంట్‌గా అతడిని భీమవరం బుల్స్ జట్టు కొనుగోలు చేసింది. అంతేకాకుండా తననే జట్టుకు సారిథిగా నియమించింది. ఇకపై ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో భీమవరం కెప్టెన్‌గా నితీశ్ రెడ్డి మనకు కనిపించనున్నాడు. ఈ నేపథ్యంలోనే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రెండో అతిపిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. ప్రస్తుతం నితీశ్ వయసు 22 సంవత్సరాలు. నితీశ్ కంటే ముందు షేక్ రషీద్ ఈ లీగ్‌లో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. అతడు 19 సంవత్సరాల వయసులో ఆంధ్ర లీగ్‌లో కెప్టెన్ అయ్యాడు. అయితే ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, తుంగభద్ర వారియర్స్, వైజాగ్ లయన్స్, విజయవాడ సన్‌షైనర్స్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 8, 2025న ప్రారంభమవుతుంది. ఈ మొత్తం టోర్నమెంట్ దాదాపు 2 వారాల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 24న జరగనున్న ఫైనల్‌తో 2025న ఎడిషన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ముగుస్తుంది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతాయి. ఇది 2022లో ప్రారంభమైంది. ఇప్పటివరకు మూడు విజయవంతమైన ఎడిషన్‌లను పూర్తి చేసింది. ఈ మూడు ఎడిషన్‌లలో, కోస్టల్ రైడర్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్ టైటిల్‌ను గెలుచుకున్నాయి.

# సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు



టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్‌పై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ప్రశంసల జల్లు కురిపించాడు. సిరాజ్.. టీమిండియా బౌలింగ్ సింహం అని కొనియాడాడు. అతని అంకిత భావం, పోరాట స్ఫూర్తి అద్భుతమన్నాడు. సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టమని తెలిపాడు. ఎన్ని ఓవర్లు వేసినా అలిసిపోడని, జట్టు కోసం అదనపు బాధ్యత తీసుకునేందుకు ఎప్పుడూ ముందుంటాడని చెప్పుకొచ్చాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఆడిన సిరాజ్ 32 సగటుతో 13 వికెట్లు తీసాడు. జస్‌ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో (6/70) ఆరు వికెట్లతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. లార్డ్స్ టెస్ట్‌లో బ్యాట్‌తోనూ జడేజాతో కలిసి టీమిండియా విజయం కోసం పోరాడాడు. కానీ దురదృష్టవశాత్తు ఆఖరి వికెట్‌గా వెనుదిరగడంతో భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో టెస్ట్ బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ర్యాన్ టెన్ డస్కాటే.. సిరాజ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుతూ ప్రశంసల జల్లు కురిపించాడు. ' మహమ్మద్ సిరాజ్ వంటి ఆటగాడు జట్టులో ఉండటం టీమిండియా అదృష్టం. ఒక ఫాస్ట్ బౌలర్‌గా అతని నుంచి మనం ఆశించే ఫలితం ఎప్పుడూ రాకపోవచ్చు. కానీ మనస్ఫూర్తిగా చెబుతున్నా అతను ఓ సింహం. అతను బంతిని అందుకున్న ప్రతీసారి ఏదో జరగబోతుందని అనిపిస్తుంది. అతను ఎప్పుడూ వర్క్‌లోడ్‌ను తగ్గించుకునేందుకు ప్రయత్నించడు. అయితే అతని పనిభారాన్ని జాగ్రత్తగా సమన్వయం చేయాల్సిన బాధ్యత మాపై ఉంది. అతను అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి కావాల్సిన ఫిట్‌నెస్‌తో ఉన్నాడా? అనేది మేం నిర్ధారించుకోవాలి. కొన్నిసార్లు అతను ఆడటానికి సిద్ధంగా ఉన్నా.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా రెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు. మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌తో చివరి మ్యాచ్‌కు సంబంధించిన బౌలింగ్ కాంబినేషన్‌పై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ర్యాన్ టెన్ తెలిపాడు. 'మ్యాచ్ టైమ్ వరకు బౌలింగ్ కాంబినేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యంగా అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించే విషయాన్ని పరిశీలుస్తున్నాం. అతను మా ప్రణాళికలో ఉన్నాడు. కానీ పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తరహాలోనే సిరాజ్ ఎప్పుడూ ఎక్స్‌ట్రా ఓవర్ వేసేందుకు సిద్ధంగా ఉంటాడు. ఇలాంటి అటిట్యూడ్‌తో ఉండే ఆటగాళ్లు చాలా అరుదు. కొన్నిసార్లు సిరాజ్ బాధ్యత తీసుకునే ప్రయత్నం చేసినా.. అడ్డుకోవాల్సిన బాధ్యత మేనేజ్‌మెంట్‌పై ఉంది.'అని ర్యాన్ టెన్ డస్కాటే తెలిపాడు. 2023 నుంచి టీమిండియా 27 టెస్ట్ మ్యాచ్‌లు ఆడగా ఇందులో సిరాజ్ 24 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఇప్పటి వరకు 569.4 ఓవర్లు బౌలింగ్ చేశాడు. మరే భారత బౌలర్ కూడా ఇన్ని ఓవర్లు వేయలేదు. ఈ రెండేళ్ల సమయంలో ప్రపంచ క్రికెట్‌లో సిరాజ్ కంటే ముందు ప్యాట్ కమిన్స్(721.2 ఓవర్లు), మిచెల్ స్టార్క్(665.1) మాత్రమే ఎక్కువ బౌలింగ్ చేశారు. ఈ గణంకాలే సిరాజ్ ఫిట్‌నెస్‌కు అద్దం పడుతున్నాయి.

# రామయణంలో సీతగా సాయిపల్లవి

## గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్నందునే ఎంపిక



భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు- వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టె-క్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, -టె-క్నికల్ టీ-మ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీ-వల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మెం-త్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది.


# సప్త లోకాలను దాటుకుంటూ పోయాం

### సత్యలోకం నుంచే విశ్వంభర మొదలు స్టోరీలైన్ చెప్పేసిన దర్శకుడు వశిష్ట

చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర' సినిమా స్టోరీపై ఇప్పటికే ఎన్నోసార్లు రూమర్స్ వచ్చాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ దర్శకుడు వశిష్ఠ దీని స్టోరీ లైన్ చెప్పేశారు. మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైన 7, కింద 7 ఉంటాయి. ఇప్పటి వరకూ ఈ 14 లోకాలను ఎవరికి తోచినవిధంగా వాళ్లు చూపించారు. యమలోకం, స్వర్గ, పాతాళలోకం.. ఇలా అన్నిటినీ చూశాం. విశ్వంభరలో నేను వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకాన్ని ఇందులో చూపించా. ఈ 14 లోకాలకు అదే బేస్. హీరో డైరెక్ట్‌గా ఆ లోకానికి ఎలా వెళ్తాడు? హీరోయిన్‌ను ఎలా తిరిగి తెచ్చుకుంటాడు?' అనేదే ఈ సినిమా కథ అని దర్శకుడు వివరించారు. ప్రస్తుతం ఈ విషయాన్ని చిరు అభిమానులతో పాటు సినీ ప్రియులు షేర్ చేస్తున్నారు. వాస్తవ ప్రపంచాన్ని తలపించేలా సెట్స్ వేసినట్లు గతంలోనే దర్శకుడు ఓ సందర్భంలో చెప్పారు. ఇప్పుడు కథను వివరించారు. దీంతో ఈ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రపంచంలోనే టాప్ వీఎఫ్‌ఎక్స్ కంపెనీలు దీనికోసం పనిచేస్తున్నాయి. ప్రపంచస్థాయి విజువల్ ఎఫెక్ట్స్ అందించాలన్నదే తపనతో పనిచేస్తున్నట్లు- వశిష్ఠ ఇప్పటికే తెలిపారు. వీఎఫ్‌ఎక్స్ సాయంతో సరికొత్త ప్రపంచాన్ని వెండితెరపై ఆవిష్కరించామని చిరంజీవిని ఇప్పటివరకూ చూడని పాత్రలో చూస్తారని అన్నారు. పాన్ ఇండియా స్థాయిలో రానున్న ఈ సినిమాలో చిరంజీవి సరసన త్రిష, ఆషికా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే వీరిద్దరితో పాటు- నాగిని సీరియల్‌తో ఆకట్టుకున్న నటి మౌనీరాయ్‌తోనూ చిరు స్టెపులు వేయనున్నట్లు- సమాచారం. చిరంజీవి సూపర్ హిట్ సినిమా 'ఖైదీ'లోని రగులుతోంది మొగలిపొద.. పాట రీమేక్‌కు నాగినితో కలిసి చిరు మరోసారి మెస్మరైజ్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై అధికారిక ప్రకటన కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.



# సార్ మేడమ్‌గా వస్తున్న నిత్యా, విజయ్ సేతుపతి



తమిళ నటుడు విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. తెలుగులో ఈ సినిమాను సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

# 8న విడుదలవుతున్న బకాసుర రెస్టారెంట్


తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష -టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.





# గ్రామీణ నేపథ్యంతో వచ్చిన...కొత్తపల్లిలో ఒకప్పుడు మూవీ

అప్పుడప్పుడూ పరిమిత వ్యయంతో రూపొందుతున్న సినిమాలూ విడుదలై అదృష్టాన్ని పరీక్షించుకుంటూ ఉంటాయి. వినూత్నమైన కథలే వీటి బలం. ఆ తరహాలో పరిమిత వ్యయంతో రూపొందిన సినిమానే 'కొత్తపల్లిలో ఒకప్పుడు'. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాల నిర్మాణం వెనక ఉన్న ప్రవీణ పరుచూరి... మెగాఫోన్ చేతపట్టి ఈ సినిమాని తెరకెక్కించారు. రామకృష్ణ (మనోజ్ చం) ఇంటర్ వరకూ చదువుకున్న కుర్రాడు. కొత్తపల్లిలో అందరికీ వడ్డీలకు అప్పులు ఇచ్చే అప్పన్న (రవీంద్ర విజయ్) దగ్గర సహాయకుడిగా పనిచేస్తుంటాడు. ప్రత్యేకంగా రికార్డింగ్ డాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఊరి పెద్ద అయిన రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌని) అంటే రామకృష్ణకు ఇష్టం. తన ప్రేమకి సాయం చేయాలని... తామిద్దరినీ కలపాలని సావిత్రి స్నేహితురాలైన అందం అలియాస్ ఆదిలక్ష్మి (ఉషా బోనె)ని కోరతాడు. ఆ విషయం గురించే ఊళ్లోని గడ్డి వాము దగ్గర కలిసి మాట్లాడుతుండగా కథ అడ్డం తిరుగుతుంది. రామకృష్ణకీ, అందంకీ మధ్య సంబంధం ఉందని, ఇద్దరికీ పెళ్లి చేయాలని పంచాయతీ తీర్మానం చేస్తుంది. అందంతో పెళ్లికి ఏమాత్రం ఇష్టపడని రామకృష్ణ ఏం చేశాడు? తాను ప్రేమించింది సావిత్రినని చెప్పాడా, లేదా? రామకృష్ణకి ఈ విషయంలో సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తి ఎవరు? వడ్డీలకి అప్పులు ఇస్తూ జలగలా పీల్చిన అప్పన్న ఊరి జనాలకి దేవుడు ఎలా అయ్యాడు? తదితర విషయాలు తెలియాల సమాహారంగా కథ నడుస్తుంది. గ్రామాల్లోని సామాజిక, రాజకీయ స్థితిగతులు, విశ్వాసాల్ని ప్రతిబింబిస్తూ సాగే కథ ఇది. వ్యంగ్యం, సామాజిక వ్యాఖ్యానం ఇందులో కీలకం. గ్రామీణ నేపథ్యం, అక్కడ అమాయకత్వం నింపుకొన్న పాత్రలు, అవి పండించే స్వచ్ఛమైన హాస్యం, డ్రామా చాలావరకూ సినిమాని ఆసక్తికరంగా మార్చేశాయి. దేవుడంటే నిజమో, అబద్ధమో కాదు... నమ్మకం అని చెప్పిన తీరు, సృష్టించడమే కాదు, నాశనం చేయడం కూడా కష్టమే అని అని చెప్పిన వైనం ఆలోచింపజేస్తుంది. చాలావరకూ నిజాయతీగా చేసిన ఓ మంచి ప్రయత్నం అనిపిస్తుందీ సినిమా. అయితే చెప్పాలనుకున్న విషయాన్ని గాఢంగా, లోతుగా చెప్పడంలోనే తడబాటు కనిపించింది. అటు హాస్యానికి, ఇటు- సామాజికాంశాలకు సమన్యాయం చేయలేకపోయింది. ప్రథమార్ధం అంతా ఊరినీ, అందులోని పాత్రల్ని పరిచయం చేస్తూ సరదాసరదాగా సాగుతుంది. గడ్డివాము దగ్గర వ్యవహారం, విరామానికి ముందు సన్నివేశాలతో కథలో చోటు-చేసుకునే మలుపులు సినిమాని ఆసక్తికరంగా మార్చేస్తాయి. ద్వితీయార్ధంలో తాత్వికత ఎక్కువగా కనిపిస్తుంది. హాస్యం పాళు తగ్గడం, కథ ఓ థ్రిల్లర్‌గా మలుపు తిరగడం, అవి వాస్తవికతకి దగ్గరగా లేకపోవడంతో సినిమా గాడి తప్పినట్టుగా అనిపిస్తుంది. అప్పన్నని దేవుడిగా మార్చే సన్నివేశాలు, నమ్మకాన్ని నాశనం చేయాలని కథానాయకుడు చేసే ప్రయత్నాలు, అవి బెడిసికొట్టే వైనం సినిమాటిక్‌గా అనిపిస్తాయి. ప్రేక్షకుడి కాలక్షేపానికి మాత్రం లోటులేదు.




Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463